## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలన్నదేలక్ష్యం

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** గిరిజన యువత కోసం రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించడం జరిగిందని, ఈ పథకం కింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్హత మరియు ఆసక్తి కల గిరిజన నిరుద్యోగులు OBMMS ఆన్లైన్ పోర్టల్ https://tgob-mmsnew.cgg.gov.in% ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును అర్హత ప్రమాణాలు పథకాలు మరియు ఇతర వివరముల కొరకు https://tgobmms.cgg.gov.in వెబ్సైట్ నందు పొందుపరచబడినవి ఈ నమోదు ప్రక్రియ 14.4.2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము నాగర్ కర్నూల్ జిల్లా నందు లేదా MPDO ఆఫీసు నందు సంప్రదించాలని తెలియజేశారు.

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 2 ఏప్రిల్ 2025 పేజీలు 8

# పేదల చెంతకు సన్నబియ్యం

- అర్భాటంగా ప్రారంభించిన ఎమ్మెల్యేలు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్దిదారులు
- మాఫియాకు కళ్లెం పడెనా...?

"ఇంతకాలం పేదల సబ్సిడి బియ్యాన్ని పందికొక్కుల్లా తిన్నారు. రేషన్ షాపుల ద్వారా లబ్దిదారుల ఇంటికి చేరకుండానే బియ్యం ప్రక్కదారి పట్టించారు. దొడ్డు బియ్యం ఉన్నందున లబ్దిదారులు కూడా నోరు విప్పలేదు. డీలర్లు, రైస్ మిల్లర్లు, మాఫియా కలిసి ఇష్టం వచ్చినట్లుగా బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తు లక్షలు గడించారు. ఇది నిన్నటివరకు జరిగింది. ఇకపై వీరి ఆటలకు కళ్ళెం పడనుంది. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్భాటంగా ప్రారంభించారు. ఉగాది పండుగ సందర్భంగా ఆయన ఈ ఫథకాన్ని లాంఛనంగా ప్రారంభించడంతో పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రంజాన్ పండుగ పరుసటి రోజు అంటే మంగళవారం ఈ పథకాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు ప్రారంభించారు."





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్న సబ్సిడీ బియ్యం యధేచ్ఛగా దోపిడికి గురైంది. పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడంతో బియ్యం అక్రమ రవాణా అడ్డు అదుపు లేకుండా సాగింది. ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బియ్యం అక్రమ రవాణా జరుగుతుండడంతో రేవంత్ సర్కార్ ఆ వైపు దృష్టి సారించింది. పేదోడికి దక్కాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి కోట్లు కుమ్మెస్తున్న మాఫియా వ్యాపారస్తులు, డీలర్లు, మిల్లర్ల ఆట కట్టించేందుకు సరికొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ఇకపై పేదలు దొడ్డుబియ్యం కాకుండా సన్న బియ్యంతో బువ్వ తినాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వంపై ఎంతో భారం పడుతున్నా ఆలోచన చెయ్యకుండా ఈ పథకాన్ని అమలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన సన్నరకం బియ్యానికి ప్రభుత్వం 500 చొప్పున బోనస్ ప్రకటించడంతో ఏ రాష్ట్రంలో లేనంతగా వరి పంటలు ఈ రాష్ట్రంలో రైతులు పండించారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు బోనస్ ఇవ్వడంతో పాటు పేదలకు సన్న బియ్యాన్ని అందించేందుకు శ్రీకారం చుట్టారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించిన వెంటనే ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్‌లో ఆయా నియోజకవర్గాల్లో స్థానిక శాసన సభ్యులు కూడా రేషన్ షాపుల దగ్గరకు వెళ్ళి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు పంపిణి చేశారు. జిల్లాలో అన్ని చోట్ల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు, అధికారులతో కలిసి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం అయిన మహబూబ్‌నగర్‌లో ఇక్కడి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాత్రం నేడు బుధవారం సన్న బియ్యం పంపిణి చేసే కార్యక్రమాన్ని షెడ్యుల్డ్ ప్రకటించారు. ఆయా ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని రేషన్ షాపుల ద్వారా పంపిణి చేసే బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. లబ్దిదారులు కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇది ఇలా ఉండగా సబ్సిడి బియ్యం అక్రమ రవాణాలో ముందు వరుసలో ఉన్న నారాయణపేట, కోస్గి, మద్దూర్, మహబూబ్‌నగర్, జడ్చర్ల, కల్వకుర్తి, వనపర్తి, గద్వాల, అలంపూర్ తదితర ప్రాంతాలలో బియ్యం మాఫియాకు ఇక చెక్ పడినట్లేనని అధికార వర్గాలు భావిస్తున్నాయి. కేవలం రేషన్ షాపుల ద్వారానే కాకుండా ప్రభుత్వం నుండి సియంఆర్ కింద కేటాయించిన వరి ధాన్యాన్ని కూడా మిల్లర్లు ప్రక్కదారి పట్టించకుండా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారు, విజిలేన్స్ అధికారులకు పూర్తి స్థాయిలో అధికారాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. అక్రమ వ్యాపారస్తులు, డీలర్లు, మిల్లర్లకు అంటకాగిన అవినీతి అధికారులలో భయం పట్టుకుంది. ఏది ఏమైన తెలంగాణ సర్కార్ ప్రకటించిన ఈ కొత్త పథకం పట్ల రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలు, గ్రామాల్లో హర్షం వ్యక్తం అవుతుంది. అదేవిధంగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తే సబబుగా ఉంటుందని పలువురు అంటున్నారు.



# ఈద్గా వద్ద కూడా రాజకీయాలా ?

**- సీటు దొరకలేదు అనడం సిగ్గుచేటు - డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** సందు దొరికితే రాజకీయాలు చేయడం బిఆర్‌యస్ నేతలకు అలవాటేనని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి విమర్శించారు. మంగళవారం బిసిసి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చివరకు ఈద్గా వద్ద కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు ఈద్గా వద్ద కుర్చి దొరకలేదు అని పచ్చి అబద్ధం చెప్పడం సమంజసం కాదన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలను ఏ విధంగా గౌరవించారో అందరికి తెలుసు అన్నారు. మిమ్మల్ని అవమాన పరిచినట్లు ముస్లిం సమాజంపై మచ్చ వేయడం భావ్యం కాదన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ఈ కార్యక్రమం జరిగిందని మాజీ మంత్రి గుర్తించుకోవాలి. ఐయన్‌టియుసి నాయకుడు రాములు యాదవ్ మాట్లాడుతూ ఈద్గా వద్దకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వచ్చే సరికి కుర్చీలు ఉన్నాయి. ఆయన కూర్చోకుండా రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు. నీవు అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది బిసి బిడ్డలను జైలుకు పంపించావు అని ప్రశ్నించారు. మైత్రి యాదయ్య, బండేకర్ విశ్వనాథ్, మున్నూరు రవి, మెట్టుకాడి ప్రభాకర్ లాంటి బిసి బిడ్డలను జైలుకు పంపింది నీవు కాదా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపాల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యం.డి. ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన పేట ఎమ్మెల్యే



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అండర్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల వారిని అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రతి ఒక్క లబ్ధిదారులకు చేరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సదాశివరెడ్డి. జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య. జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి. మండల అధ్యక్షుడు బెలగొండి ఈరన్న. పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్. పోలేమోని రామకృష్ణ. బొంత మొగులయ్య. జంగిడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి అర్హులైన నిరుద్యోగులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి, పదర ఎంపీడీవో వెంకటయ్య,



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో నీ పరిధిలోని గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత యువకులు అర్హులైన వారందరూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలని పదర ఎంపీడీవో వెంకటయ్య తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులు 50 వేల నుండి నాలుగు లక్షల వరకు గల యూనిట్లకు గాను మీ సేవలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తు చేసిన పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలని ఆయన సూచించారు, ఈ పథకాలలో 80 శాతం, 70 శాతం 60 శాతం సబ్సిడీ సంబంధించిన యూనిట్లకు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటయ్య కోరారు.

## ఆదిత్య పరా శ్రీ స్వామికి భద్రత కల్పించండి

### బాల్ రాజ్ యాదవ్, ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా బిజ్వార్ గ్రామం అంబాత్రయ క్షేత్రం పీఠాధిపతి ఆదిత్య పరా శ్రీ స్వామికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించాలని ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు కొండ సత్య యాదవ్ సైన్యం నారాయణ పేట జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు ఆదిత్య పరా శ్రీ స్వామి వారు ఇటీవల కాలంలో కాలంలో ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటు హిందువులను చైతన్యం చేస్తూ ప్రసంగిస్తుండటంతో కొంత మంది నకిలీ ఐడీలతో అకౌంట్లు సృష్టించి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకువస్తున్నాను. ఏప్రిల్ 4వ తేదిన అంబాత్రాయ క్షేత్రం లో నిర్వహించే 5వ గోమాత కల్యాణాం ఉంటుంది కనుక ఈ నెల 4వ తేది వరకు ప్రభుత్వం భద్రత కల్పించాలని అన్నారు.

## 29 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత - ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జలాల్పూర్ గ్రామానికి చెందిన తెలుగు హనుమంతు అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల నుండి రేషన్ బియ్యం సేకరించి ఈరోజు ఆటోలో 29 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను కర్ణాటకకు తరలిస్తుంటే జలాల్పూర్ బస్టాండ్ దగ్గర టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి డిటి కాలప్ప గారి పంచనామానంతరం తెలుగు హనుమంతు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం ను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు.

# అత్యాచార బాధితురాలికి ప్రభుత్వం అండ..

### - ఊర్కొండ పేట అత్యాచార ఘటనపై ఆరా తీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
### - ప్రభుత్వం తరపున బాధితురాలికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన సీఎం.
### - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి.





**ఊర్కొండ, మేజర్ న్యూస్:** ఊరుకొండ పేట అత్యాచార ఘటనలో బాధితురాలికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ సంఘటన లో నిందితులు ఎవరైనాప్పటికీ వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఒక వివాహిత మహిళపై సామూహిక అత్యాచార సంఘటన జరిగిన నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానిక ఆలయ అధికారులు పోలీస్ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊర్కొండ పేట ప్రాంతం నుంచి మొదటిసారి జెడ్పిటిసి సభ్యుడిగా గెలిచారని ఆ తరువాత ఆయన ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు జరిపించారని తెలిపారు. తాను కూడా ఎమ్మెల్యే ఎన్నికలలో తన బీఫామ్ ను ఆంజనేయస్వామి పాదాల వద్ద పెట్టి పూజించిన తర్వాతనే నామినేషన్ దాఖలు చేశానని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ సమీపంలో జరిగిన ఈ సంఘటనను సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పరిగణిస్తున్నారని, ఈ విషయం గా తనతో సీఎం ఫోన్లో మాట్లాడారని అనిరుద్ రెడ్డి వివరించారు. జరిగిన సంఘటనలో 8 మంది నిందితులు ఉన్నారని చెప్తుండగా వారిలో ఆరు మంది బిఆర్ఎస్, ఇద్దరు బిజెపి పార్టీలకు చెందిన వారు ఉన్నారని తన దృష్టికి వచ్చిందన్నారు.

అయితే ఏ పార్టీ నాయకులైన ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడమని చెప్పరని అందుకే నిందితులు ఏ పార్టీ చెందిన వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్ని పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని, ఇప్పుడు రాజకీయాలు ముఖ్యం కాదని బాధితురాలికి న్యాయం చేయడ%శీ%,అండగా ఉండడమే ప్రధానమని పేర్కొన్నారు. కొంతమంది ఈ అత్యాచార సంఘటన ఆంజనేయ స్వామి ఆలయానికి సమీపంలోనే జరిగిందని దుష్ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి ఈ సంఘటన జరిగిన ప్రాంతానికి ఆలయం చాలా దూరంగా ఉందని సంఘటన జరిగిన ప్రదేశం కూడా ఆలయానికి చెందిన భూమి కాదని అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయానికి రాష్ట్రవ్యాప్తంగా భక్తులు వస్తుంటారని ఆలయం వెనుక వైపున పెద్ద గుట్టలు అటవీ ప్రాంతం ఉన్న కారణంగా ఆలయ పరిసరాలలో రక్షణ చర్యలు మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో లైటింగ్ వసతులను మెరుగుపర్చడంతో పాటు ఆలయ ప్రాంతానికి చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. ఈ ఆలయానికి భక్తులు ఎక్కువగా వచ్చే శనివారం రోజున మాత్రమే పోలీస్ పికెటింగ్ ఉంటుందని అయితే ఇలా కాకుండా ప్రతిరోజు కూడా ఒక పోలీస్ ఆలయం వద్ద రక్షణ గా ఉండే విధంగా తాను పోలీస్ అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. జరిగిన సంఘటనపై నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తో మాట్లాడానని పోలీసులు ఈ సంఘటనకు సంబంధించిన నిందితుల విషయంలో స్వేచ్ఛగా చర్యలు తీసుకోవాలని వారికి మద్దతుగా ఎవరి నుంచి ఎలాంటి వత్తిళ్లు రాకుండా తాను చూసుకుంటానని హామీ ఇచ్చానని తెలిపారు. ఈ సందర్భంగానే విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన బదులిస్తూ సామూహిక అత్యాచార సంఘటనకు సంబంధించిన పలు వివరాలు తనకు తెలిసినప్పటికీ బాధితురాలి సంక్షేమం దృశ్య మానవత దృక్పథంతో ఆ వివరాలను వెల్లడించలేకపోతున్నానని స్పష్టం చేశారు. ఇటువంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయని అయితే వాటిపై ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు ముందుకు రాలేదని తనతో కొందరు స్థానికులు చెప్పారని ఈ విషయాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారని అనిరుద్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యంగా గంజాయి, మాదక ద్రవ్యాలు లాంటి మత్తు పదార్థాల కారణంగా యువత పెడద్రోవ పడుతుందని ఊర్కొండ పేట సంఘటనలో నిందితులు కూడా పాతికేళ్ల లోపు వయసు ఉన్నవారేనని చెప్పారు. తమ ప్రభుత్వం గంజాయి, మాదకద్రవ్యాల లాంటి వాటిని ఉక్కుపాదంతో అణచివేయడానికి కృతనిశ్చయంలో ఉందన్నారు. వీటి గురించి తెలిసిన ప్రజలు ప్రభుత్వానికి సమాచారం ఇస్తేనే చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని, తెలిసినా కూడా చెప్పకపోతే వాటిని కట్టడి చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. జరిగిన సంఘటన లో అధికారుల ప్రమేయం ఉందని తేలితే వారు కూడా జైలుకు పోవడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సంఘటన లో కిలక పాత్ర పోషించినట్లు చెప్పబడుతున్న ఆలయ తాత్కాలిక ఉద్యోగిని ఇప్పటికే ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఆలయ ఈవో వచ్చిన తర్వాతనే అవినీతి తగ్గిందని ఆలయానికి నూతనంగా నియమించిన పాలకమండలి బాధ్యతలు చేపట్టిన తర్వాతనే ఆలయ పరిసరాలలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. బాధితురాలికి న్యాయం చేస్తానని ఆమె కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.

## బాబు జగ్జీవన్ రావు నూతన కమిటీ ఎన్నిక



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో మంగళవారం బాబు జగ్జీవన్ రావ్ కాలనీలో నూతన కమిటీని పెద్దలు గౌరవ అధ్యక్షులు కోరిమారెప్ప,నారాయణ, లింగప్ప,కనకప్ప,బస్వరాజ్,యం.ఆర్ అనిల్, వెంకటప్ప, పోస్ట్ జుట్ల రాములు, జుట్ల శంకర్, అశోక్ కుమార్, మోహన్,గట్టు కురుమయ్య, విష్ణువర్ధన్, డేవిడ్ మహారాజ్, యం.ఆర్ వెంకటప్ప ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులు అధ్యక్షుడుగా జుట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా నరేందర్,ప్రధాన కార్యదర్శిగా అజయ్ రాజ్, సహాయ కార్యదర్శులు శ్యాంసుందర్, శ్రీనివాస్, శాంతప్ప, కోశాధికారిగా మారుతి, సహాయ కోశాధికారిగా వెంకట్ నారాయణ, మీడియా కన్వీనర్ గా ఆంజనేయులు, అజయ్, జగదీష్, కార్యవర్గ సభ్యులుగా, బాలరాజ్ వెంకటేష్, పోతుల భీమన్న, కె.అశోక్, ఏం ఆర్ రాఘవేంద్ర, ప్రశాంత్,సర్వజ్ఞ,దత్తురాం, ప్రవీణ్, సమీర్, రామకృష్ణ, శ్రీనివాస్, జ్ఞాన ప్రకాష్, సాయికుమార్, అమలి శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఉద్దేశించి పెద్దలు కోరి మారెప్ప, నారాయణ,మాట్లాడుతూ... ఈ యొక్క కమిటీని ఎన్నుకోవడం చాలా ఆనందకరమైన విషయంగా భావిస్తున్నాను. ఒక కమిటీ ఉండడం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయి.అని కాలనీ సమస్యల కొరకై అందరూ కలిసి ఏకమై కమిటీని ముందుకు నడుచుకోవాలి. నూతన కమిటీ సభ్యులందరూ ముందస్తు జరగబోయే బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను నూతన కమిటీ ఆధ్వర్యంలో అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులు పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద ప్రజల మనస్సు లో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** పేద ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమమని, రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుప్లా దశరత్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సన్నబియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమాములో భాగంగా దశరథ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చింతకుంట తండాలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమం లో గోపాల్ నాయక్ , రామచంద్రనాయక్ , హేమ్లా నాయక్, సూర్య నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు భేఖాతర్

**తొలిగించినా విధులకు హాజరు**

**వృద్దాశ్రమంగా మారిన స్త్రీనిధి స్టేట్ కార్యాలయం**

**ఐఏఎస్ కేటాయింపు కోరుతున్న ఉద్యోగులు , ప్రజా సంఘాలు**




**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** వివిధ శాఖలలో తిష్ట వేసిన రిటైర్డ్ ఉద్యోగులను తొలిగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భేఖాతర్ చేస్తూ గ్రామీణాభివృద్ధి శాఖా పరిధి లో ని స్త్రీనిధి సంస్థలోని రిటైర్డ్ ఉద్యోగులు మంగళవారం కూడా విధులకు హాజరయ్యారు . మార్చి 31 చివరి పని దినంగా ప్రభుత్వం జారీ చేసిన మెమో నం. 269. పీఆర్ . ఆర్ డి నందు పేర్కొనగా ఆ తేదీ దాటిన తరువాత కూడా సంస్థ లో ని రిటైర్డ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు .ప్రభుత్వం వెంటనే వీరి పై చర్యలు తీసుకోవడం తో పాటు, నానాటికి దిగజారిపోతున్న సంస్థ ప్రగతి ని కాపాడే దిశగా ఐఏఎస్ అధికారిని స్త్రీనిధి సంస్థ కి మేనేజింగ్ డైరెక్టర్ గా కేటాయించాలని స్త్రీనిధి ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి నాగపూర్ రాము, సంస్థ ఉద్యోగులు , పలు ప్రజా సంఘాలు ఒక ప్రకటన లో కోరారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత**





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని తెలుగు పేటకు చెందిన తెలుగు సత్యమ్మ మరియు లింగబాయి కాలనీకి చెందిన రిటైర్డ్ టీచర్ చిలువేరి చంద్ర ప్రకాశ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మృతులకు పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘాటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,భాస్కర్ యాదవ్, కోటేష్,టిఎన్ఆర్ జగదీష్, చేపల చిన్న, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ముందస్తుగా సిపిఎం నాయకుల అరెస్ట్



**అమరచింత, మేజర్ న్యూస్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రాష్ట్ర ప్రభుత్వం 400 ఎకరాల భూములను వేలం వేయడానికి నిరసిస్తూ చలో హెచ్ సి యు కు పిలుపునివ్వడం తో మంగళవరం ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బందితో కలిసి సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో సిపిఎం నాయకులు మాట్లాడుతూ 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం ధరాధతం చేయడానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని వారన్నారు. ప్రజా పాలన అంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా భూముల వేలంపై పునరా లోచన చేయాలని వారు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో సిపిఎం మండల నాయకులు ఆర్. ఎన్. రమేష్ ఎస్ అజయ్ లు తదితరులున్నారు.

## శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన మాల ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బ్యాగరి శేఖర్ ఈనెల 22వ తేదీ రోడ్డు ప్రమాదంలో మరణించడం తో విషయం తెలుసుకున్న జాతీయ మాలల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుమర్ల నిరంజన్, జిల్లా అధ్యక్షుడు బండి రమాకాంత్ సలహాదారులు కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం రోజు శేఖర్ దశదిన సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి 19,000/- వేల రూపాయల ఆర్థిక సహాయం శేఖర్ భార్య కు తల్లిదండ్రులకు అందించడం జరిగిందని వారు తెలియజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని ఉద్యోగుల సంఘం నాయకులు భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ,కోశాధికారి ఆంజనేయులు, నాయకులు కృష్ణ, యాదగిరి, అంకిళ్ళ రఘునాథ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సియూ భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

**- బిజెవైఎం మండల అధ్యక్షులు మొగిలి అంజి**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** భూములు అమ్మి పాలన సాగించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రానికి తలమానికం అయిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సిగ్గు చేటని బిజెవైఎం మండల అధ్యక్షులు మొగిలి అంజి అన్నారు మంగళవారం బీజేపీ పిలుపు మేరకు వెళ్తున్న నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అనంతరం వారు మాట్లాడుతూ భూములు అమ్మి పాలన సాగిస్తాం అంటే మీ అధికార మదానికి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు అలాగే మీరు తీసుకున్న ఈ అసమర్థ నిర్ణయాన్ని మార్చుకోవాలని భారతీయ జనతా యువ మోర్చా పక్షాన డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు కార్యక్రమంలో బిజేవైఎం మండల అధ్యక్షులు మొగిలి అంజి,మేడమోని రాజు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సౌట వెంకటేష్,మదనగుల సైదులు, శివ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకొండ పేట గ్యాంగ్ రేప్ నిందితులను కఠినంగా శిక్షించాలి

**- బాధిత మహిళకు పునరావాసం కల్పించాలి**

**- దేవాలయాల దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఊరుకొండ మండలం ఊరుకొండ పేట దేవాలయం దగ్గర శనివారం రాత్రి కామందులు తప్ప తాగి ఒక మహిళపై అత్యాచారం చేసి తీవ్రమైన చిత్రహింసలకు గురిచేసి గాయపరచడం జరిగిందని ఇలాంటి సంఘటనలు జరగడం ప్రజాస్వామ్యంలో చాలా దుర్మార్గమైన చర్య అని ఇటువంటి సంఘటనలు ప్రజలందరూ ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత మహిళను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాంగ్ రేప్ కి పాల్పడిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ పూర్తిచేసి కఠినమైన శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వారితో మహిళలకు వైద్య చికిత్సలు అందించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాలయం దగ్గర పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు చేపట్టాలని మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, కందికొండ గీత, జిల్లా నాయకులు పొదిలి రామయ్య ,అంతటి కాశన్న, మల్లయ్య ,వెంకటేష్ ,కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూములు అమ్మొద్దు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మొద్దని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు. మంగళవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారము రోజు జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ భూములు, సంపదను కార్పొరేట్ ,బడా కంపెనీలకు అప్పజెప్పే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు యూనివర్సిటీల బలోపేతానికి పని చేయాల్సింది పోయి యూనివర్సిటీలను బలహీనపరిచే విధంగా తమ చర్యలను కొనసాగించడం సిగ్గుచేటని విమర్శించారు. 2వేల ఎకరాలకు పైగా ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు గత ప్రభుత్వాలు అమ్ముకోవడం వలనే నేడు 1500 ఎకరాలకు మాత్రమే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ భూములను రక్షించాలని విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే వారిపైన పోలీస్ జులూమ్ ప్రయోగిస్తూ పోలీస్ స్టేషన్లకు లాకెళ్లి నిర్బంధించడం దారుణమని విమర్శించారు. మంగళ వారం రోజు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో తరలించడం ప్రజాపాలన అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సరిపోదు అన్నారు.నారాయణపేట జిల్లా లో కూడా ఎస్ ఎఫ్ ఐ నాయకులు నారాయణపేట లో నరహరి, దామరగిద్ద లో మోహన్,మహేష్ నర్వలో మహేందర్లను ఆరెస్టులు పోలీస్ స్టేషన్ లకు తరలించారన్నారు. ఆరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయలని అన్నారు ప్రజాస్వామ్యం ఏడో గ్యారెంటీ అని చెప్పుకుంటున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నేడు ప్రజా ఉద్యమాలపై కార్మిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీ భూములను యూనివర్సిటీలకి ఇవ్వాలన్నారు . అలా ఇవ్వకుండా ప్రభుత్వం మొండిగా నిరంకుశంగా ప్రభుత్వ ఆస్తులను బడా కార్పొరేట్ శక్తులకు బడా కంపెనీలకు దారదత్తం చేస్తే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.

# గద్వాల కోట చారిత్రక కట్టడాలను రక్షించి, భవిషత్ తరాలకు అందించాలి

**- గద్వాల ఘనకీర్తిని నేడు కబ్జాలతో కొందరు అప్రతిష్టపాలు చేస్తున్నారు**

**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన గద్వాల మున్సిపాల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలి.**

**- మాజీ మున్సిపాల్ చైర్మన్ యెక్క కట్టడాలు, ఆస్తుల పై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్**




**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల చారిత్రక కట్టడాలను కోట బావులను స్థలాలను కబ్జాలు కాకుండా రక్షించాలని, కొత్తబావిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గద్వాల జిల్లా సమితి డిమాండ్ చేసింది. గద్వాల చారిత్రిక కట్టడాలు స్థలాలు బావులు కబ్జాలకు గురవుతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపాలిటీ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఉదయం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంజనేయులు మాట్లాడారు. కబ్జాలకు పాల్పడుతూ ప్రభుత్వ స్థలాలను బావులను కొల్లగొడుతున్న మాజీ మున్సిపాల్ చైర్మన్ వేణుగోపాల్ పై సమగ్ర విచారణ దర్యాప్తు చేసి నిజమని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఎవరైనా ఫేక్ డాక్యుమెంట్స్ తో కొత్త బావి ఇతర స్థలాల విషయంలో తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తే ఉపేక్షించాలిసిన అవసరం లేదని అన్నారు. రాజులు నిర్మించిన కోట, చారిత్రిక కట్టడాలతో మంచి పేరు గద్వాలకు వచ్చిందని వాటి రక్షణకు పునర్నిర్మాణం కొరకు పురావస్తు శాఖ, ప్రభుత్వం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భవిషత్ లో ఎలాంటి సంఘటనలు జరిగితే అధికారులకు నాయకులకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి డి రాము, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రంగన్న, సిపిఐ మండల నాయకులు ఖాసీం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి పరమేష్, నాయకులు వెంకటన్న, గంగాధర్, కృష్ణ, కిరణ్ కుమార్ తదితులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేసిన

### మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్దొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ తిక్క తాత జాతర మరియు ఉగాది పర్వదినం పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, బాసు శ్యామల ను గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బాసు శ్యామల గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యూ భూములపై ప్రభుత్వ వైఖరి మారాలి..!!

### - జాజాపుర్ మణిశంకర్ బి జే వైయం పట్టణ అధ్యక్షులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్ నగరానికి ఊపిరితిత్తుల వంటి హెచ్ సి యూ లోని 400 ఎకరాల భూమి అత్యంత క్రూరంగా లాక్కుంటు ప్రకృతి బీభత్సాన్ని సృష్టిస్తూన్న రేవంత్ సర్కారు వైఖరి మారాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షులు జాజాపుర్ మణిశంకర్ డిమాండ్ చేశారు. యూనివర్సిటీ విద్యార్థులపై ఏకపక్ష ధోరణితో పోలీసు జూలుం ప్రదర్శనను ఖండించారు. జీవవైవిద్యమైన వృక్షజాతులు, పక్షిజాతులు, జింకలు, నెమళ్ళు, సహజ సిద్ధంగా ఏర్పడిన కుంటలు చెరువులు కలిగిన యూనివర్సిటీ భూములను దౌర్జన్యంగా అన్యాక్రాంతం చేస్తున్నారని, ఈ ప్రకృతిపై రేవంత్ సర్కార్ దౌర్జన్యానికి తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తున్న పోలీసులు అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే బేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్మీకి ఎంపికైన యువకులను సన్మానించిన తోటి మిత్రులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం అవంగాపూర్ గ్రామానికి చెందిన కే లక్ష్మీకాంత్ ఎండి రహిమాన్ పాషా ఇద్దరు ఆర్మీ సెలెక్ట్ కావడంతో ఎల్లమ్మ కాలనీ వాసులు గ్రామ ప్రజలు వారి మిత్రులు ఆనందిస్తూ వారిని శాలువాతో సన్మానించడం జరిగింది దేశ నీ కి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. గ్రామంలో చాలామంది యువకులు కూడా తమ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలని అందులో ముఖ్యంగా ఆర్మీకి సెలక్ట్ కావడం అదృష్టంగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో వారి మిత్రులు కాలనీవాసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** కుత్నేపల్లి గ్రామ పంచాయతీలో బోడగుట్ట తండాకు చెందిన నేనవత్ టాక్యా నాయక్(69)అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూ,ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## ఎస్ఎల్ బిసి టన్నెల్ లో ఇంకా లభించని 6 మంది కార్మికుల ఆచూకీ

- వేగంగా కొనసాగుతున్న కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ,స్టీల్ తొలగింపు పనులు
- ఎస్ఎల్ బిసి టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** మంగళవారం ఎస్ఎల్ బిసి టన్నెల్ కార్యాలయం వద్ద సొరంగం ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు సొరంగంలోపల జరుగుతున్న సహాయక చర్యలపై, సహాయక బృందాలు చేపడుతున్న పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఎల్ బి సి, ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న స్టీలు, ఇనుము పదార్థాలను నిర్విరామంగా టన్నెల్ బయటకు తరలిస్తున్నట్లు వివరించారు టీబీఎం చివరిభాగాలను కత్తిరించి మట్టి తవ్వకాలు చేపట్టినట్లు, సహాయక పనులకు అడ్డంకి గా ఉన్న టీబీఎం భాగాలను బయటకు తరలిస్తున్నట్లు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు వివరించారు కేంద్ర రాష్ట్ర సహాయక బృందాలు సమన్వయంతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు, కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని తెలిపారు ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి అధికారి మాధవరావు, ఎన్డిఆర్ఎఫ్ అధికారులు మన్మోహన్ యాదవ్, సత్యనారాయణ, ఎస్డిఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి జయ ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేత చంద్ర, రవీంద్రనాథ్, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి,కేరళ కడవర్ డాగ్స్ ప్రతినిధి, ప్రభాత్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం :

- అడిషనల్ ఎస్పీ రామేశ్వర్



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా అడిషనల్ ఎస్పీ %జం% రామేశ్వర్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ మార్చ్ మాసంలో అందిన పిర్యాదులు 16వచ్చినవి అందులో కౌన్సెలింగ్ ద్వారా 09 సమస్య లని FIR-4, ఈ పెట్టీ కేసులు 03, నమోదు చేసినట్లు వివరాలను వెల్లడించారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా16 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712657676 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు.

## తెలంగాణలోని కొత్త రేషన్ కార్డులపై ప్రధానమంత్రి ఫోటోని ముద్రించాలి

- కేంద్ర ప్రభుత్వం పొత్తుతో అందిస్తున్న పథకాలను కేవలం రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తున్నట్టు ప్రగల్బాలు పలకడం సిగ్గుచేటు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ కేంద్రంలో బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే సన్న బియ్యం, ?10000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవి. రైతుల వద్దనుండి సేకరించే బియ్యానికి, బియ్యం సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణా కి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుంది, ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుంది. పేదలకు ఇచ్చే సన్నబియ్యానికి అయ్యే ఖర్చులో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ?10 మాత్రమే చెల్లిస్తుంది, మిగితా ?40 కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని దాచి ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు. రేషన్ కార్డు లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి ఫోటో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, గద్వాల అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థి శివా రెడ్డి,మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నరసింహులు, రాజశేఖర్, వెంకటేష్, బెల్లం నర్సింలు తదితరులు ఉన్నారు.

## గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు, ఐపీఎస్



గద్వాల మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక%శీ%గా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ లను మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చినా ఫిర్యాదు పై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు. నిత్యం ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు. సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీ బీట్ సిబ్బందిని పెంచి పట్టణం లో ఎలాంటి నేరాలు జరగకుండా నిఘా పెంచాలని, పగలు వేళల్లో తిరిగే బ్లూ కోల్ట్స్ సిబ్బంది అలర్ట్ గా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆయా కేసులలో పట్టుబడ్డ వాహనాలు కోర్టు అనుమతి తీసుకొని డిస్పోజల్ చెయ్యాలని ఎస్సై కళ్యాణ్ కుమార్ ను ఆదేశించారు. ఎస్పి వెంట డి.ఎస్పి వై మోగిలయ్య , సిఐ టి. శ్రీను ఉన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు టెక్నికల్ అఫీషియల్ గా పిడి,బి.రూప ఎంపిక



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 2నుండి 5 వరకు ఒడిస్సా రాష్ట్రం పూరిలో జరుగు జాతీయ స్థాయి సీనియర్ మహిళల, పురుషుల ఖోఖో ఛాంపియన్ షిప్ పోటీలకు టెక్నికల్ అఫీషియల్ గా మండల పరిధిలోని కర్ని గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి బి.రూపను ఎంపిక చేసినట్లు ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుండి సమాచారం అందినట్లు పాఠశాల జిహెచ్ యం జి.వెంకటయ్య తెలిపారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు టెక్నికల్ అఫీషియల్(ఎంపైర్ )గా ఎంపికైన పిడి,బి.రూప ను తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఒబేదుల్లా కొత్వాల్ ,విలియం, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పాఠశాల జిహెచ్ యం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందము ,విద్యార్థులు అభినందించారు.

# అక్రమంగ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత: మద్దూర్ ఎస్సై విజయ్.



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా భునీడు వాగు నుంచి మంగళవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను %చీశీ. ూ06ఖఱ%1590, ట్రాలీ నెంబర్%ూ 06ఖఱ%1589 గల ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులను చూసి పారిపోగా అట్టి ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని మొగలప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ తెలిపారు అయన మాట్లాడుతూఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఆర్థిక సహాయం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిర్మలాపూర్ గ్రామంలో కి.శే.రాజేందర్ గౌడ్ కూతురు ఓని చీర వేడుకలో,పదవ తరగతి బ్యాచ్ మిత్రులు 10,వేలు ఆర్థిక సహాయం అందించారు.

## సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పేదలు సైతం ధనవంతుల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని గ్రామాలలో చౌకధర దుకాణాల ద్వారా పంపిణీ కార్యక్రమం మంగళవారం మండల పరిధిలోని కారూర్, నవాబుపేట్, రుద్రారం, కాకర్లపడ్, తీగలపల్లి, గురుకుంట గ్రామాలలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,ఏఎంసి చైర్మన్ హరలింగం,మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,నాయకులు భూపాల్ రెడ్డి,వాసు యాదవ్,దేపల్లి వెంకటేష్ గౌడ్,కూచూర్ సురేష్,నవాజ్ రెడ్డి,ఎం.డి మహేక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మైసమ్మ కమిటీ డైరెక్టర్,యువత అధ్యక్షులు నీలకంఠ,కోట్ల రాజేష్,సిర్ప సత్యం,కొల్లి నర్సింలు,దేవని ఆనంద్,ఎరుకలి రాములు,రవీందర్ రెడ్డి,రమేష్ గౌడ్,శంకర్ నాయక్,సంతోష్ నాయక్,బంక ఆంజనేయులు,బంక వెంకటయ్య,బంక శీను,నరేష్,మంగేష్ నాయక్,గోపాల్ యాదవ్,బక్క బాలయ్య,లక్ష్మణ్,తిరుపతయ్య,మరికంటి నరసింహులు, రాజు,నర్సింలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో చలివేంద్రం ఏర్పాటు




**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో కీర్తిశేషులు డప్పు కృష్ణ జ్ఞాపకార్థం మంగళవారం కుటుంబ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుండు రాజు,కృష్ణయ్య గౌడ్,డప్పు రాములు,గౌరయ్య,డప్పు శివప్రసాద్,భగవాన్ నాయక్,డప్పు సాయి,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కడుపునింపడమే ప్రభుత్వ లక్ష్యం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చౌక ధర దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేస్తున్నే ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య. మండల అధ్యక్షుడు బెలగొండి వీరన్న. పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్.పోలేమోని రామకృష్ణ. కాటికొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 3 న పరిశ్రమల పాత్రపై జాతీయ సదస్సు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎం.వి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామర్స్ విభాగం వారు తెలంగాణ ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో ఆర్థిక అభివృద్ధిలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పాత్ర: అవకాశాలు మరియు సవాళ్లు"అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సును 3 న నిర్వహిస్తున్నాం అని ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి మరియు సెమినార్ కన్వీనర్ డాక్టర్ మంజుల మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ,అతిథులుగా కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్ ప్రొఫెసర్ జి.యాదగిరి ,ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్. రాజేంద్ర సింగ్ ,ప్రత్యేక ఆహ్వానితులుగా పాలమూరు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే.రాజ్ కుమార్ ,సెమినార్ ముఖ్య వక్తులుగా జిల్లా ఇండస్ట్రీస్ మేనేజర్ శ్రీ పి. ప్రతాప్ ,ఆంధ్ర ప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ, అనంతపూర్ అసోసియేట్ ప్రొఫెసర్ వై.కేశవరెడ్డి విచ్చేసి ప్రసంగించనున్నారు. ఈ సెమినార్ లో పరిశోధనా పత్రాలు సమర్పించడానికి 121 మంది తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల నుండి హాజరవుతారని తెలిపారు.

# జ్యోతిరావు పూలే జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

### - బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖుడు, అంబేద్కర్ ను తన గురువుగా భావించిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జన్మదిన రోజును ప్రభుత్వం అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం శ్రీనివాస్ సాగర్ కోరారు. ప్రెస్ క్లబ్ భవనంలో మంగళవారం లో విలేకరులతో మాట్లాడుతూ ,తన జీవితాన్ని మొత్తం విద్య, అణగారిన వర్గాల కోసం అభ్యున్నతి కోసం కృషిచేసిన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, భార్య సావిత్రిబాయి తో కలిసి భారత దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన పూలే, తన జీవితాన్ని మొత్తం బహుజనుల కొరకు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పూలే జయంతి రోజును ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించి ఆరోజు మొత్తం కార్యక్రమాలు నిర్వహించి అతని గొప్పతనాన్ని అందరికీ తెలియజేసే విధంగా ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. రిటైర్డ్ డి ఈ ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ ,జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని ఉద్దేశంతో సత్యశోధక్ అనే సంస్థను ఏర్పాటు చేసి అన్ని కులాలను, మతాలను భాగస్వామ్యం చేసి అన్నగారిన వర్గాల పక్షాన పోరాటం చేసిన మహాయోధుడు అన్నారు. అంతటి మహానుభావుని జన్మదినం రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి భీంపల్లి శ్రీకాంత్, రమేష్ గౌడ్,బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.ఎన్. విజయకుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బంద్రవల్లి మాజీ సర్పంచ్ మహేష్ గౌడ్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన కోదండరామస్వామి





**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామంలో ఏప్రిల్ రెండో తేదీ నుండి ఏడో తేదీ వరకు కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. 2 తేదీన పునవహ వాచనం, అ ం క ు రా ర్ప ణ , 3 తే దీ న ధ్వజారోహణము, బేరి పూజ దేవత ఆహ్వానం, హెూమం 4 తేదీన నిత్య హెూమం బలిహరణం సీతారామ కళ్యాణం,5 తేదీన హెూమం ప్రబో ఉత్సవం,6 తేదీన నిత్య హెూమం, బలిహరణం రాత్రికి రథోత్సవం జరుగుతాయి అన్నారు, 7 తేదీన చక్ర స్థానముతో బ్రహ్మోత్సవం ముగుస్తుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రభుత్వం తక్షణమే వెనక్కి తగ్గాలి

### - బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు పీకే నరసింహ



**మక్తల్ మేజర్ న్యూస్ :** సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రభుత్వం తక్షణమే వెనక్కి తగ్గాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు పీకే.నరసింహ ఆరోపించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి శివారులో సర్వే.నం 25 లోని 400 ఎకరాల భూమిపై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆరోపించారు.అర్ధరాత్రి బుల్డోజర్లతో చెట్లను నరుకుతుంటే నెమలుల ఆర్తనాదాలు హృదయవిదారకంగా ఉన్నాయని అన్నారు.యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతకు పాల్పడుతుందని దీనిని అడ్డుకున్న ఏబీవీపీ నాయకులను అక్రమ అరెస్టులకు పాల్పడింది. హైదరాబాద్ కు ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో సెంట్రల్ యూనివర్సిటీ దాని చుట్టూ ఉన్న ప్రాంతాలేనని ప్రభుత్వం గుర్తించాలన్నారు. వన్యప్రాణి సంరక్షణ అనే పదాన్ని తుంగలో తొక్కి అడ్డగోలు హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలమైందన్నారు.ఆరు గ్యారెంటీల ముచ్చటను అటకెక్కించి విద్యార్థులపై అవలంబిస్తున్న తీరు దుర్మార్గమని దీనిని బీజేవైఎం మక్తల్ శాఖ తీవ్రంగా కండిస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం అప్పులను తీసుకురావడమే తమ ఏజెండాగా పెట్టుకున్నట్టు ప్రజలు ఆలోచిస్తున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హెచ్.సి.యు కు రెండుసార్లు వచ్చి వెళ్లిన దాంట్లో అంతరయ్యాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఇలా గ్రీన్ ప్రాంతాలను అమ్ముకుంటూ పోతే ఢిల్లీ తరహా భవిష్యత్తులో పక్షులు హైదరాబాద్ లో ఊపిరి పీల్చుకోవడం కష్టమవుతుందని తక్షణమే ప్రభుత్వం నిర్ణయన్ని మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుర్వలింగం,రాజగౌడ్, బ్యాటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రతి పేదవాడికి రేషన్ షాప్ లో ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్య క్రమాన్ని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని అందించాలని, అలాగే దొడ్డు బియ్యం దళారుల పాలు అవుతుంది అని, ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె బాల్ రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, నాయకులు , గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి బ్రమోత్సవాలు ప్రారంభం





మొదటి రోజు ఉదయం సుప్రభాత సేవా, అంకురార్పణం,ద్వాజరోహనం స్వామి అమ్మవార్లకు అభిషేక కార్యమాలు జరిగాయి.బుధవారం రుద్రాభిషేకము మరియు సాయంత్రం పల్లకి సేవ,నందికోల,స్వామి వారి ఊరేగింపు, రాత్రికి పూల తేరు మరియు తెల్లవారు జామున అగ్ని గుండ ప్రవేశము జరుగును.అలాగే గురువారము భజన కీర్తనలు ఆలపిస్తారు.తరువాత రెట్టపట్ల కార్యక్రమం నిర్వహిస్తారు.దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం మరియు భక్తుల వసతి గృహాల నిర్మాణం జరుగుతుంది కాబట్టి భక్తులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు శివకుమార్ స్వామి, గణేష్ స్వామి మరియు మోనేష్, బసప్ప, బలప్ప, స్వామి వారి భక్తులు పాల్గొన్నారు..

## ఎడ్ల బండ గిరక పోటీలను ప్రారంభించిన సూర్యచంద్ర పౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం ఎల్లిగండ్ల గ్రామంలో మంగళవారం రోజున గ్రామ ప్రజల సహకారంతో సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఎడ్ల బండ్ల గిరక పోటీని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర పౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే పట్టణాలు అభివృద్ధి చెందుతావని తెలిపారు నేటి తరంలో కూడా పాడి పశువులను పోషించడం వాటిని పరిరక్షించుకోవడం కోసం మనందరం ఎంతో కృషి చేయాలని వాటి ద్వారా మానవ మనుగడకి ఎంతో అభివృద్ధి తోడ్పడి ఉందని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలు సన్మానించడం జరిగింది.ఈ పోటీల్లో మొదటి బహుమతి గెలుపొందిన అభ్యర్థికి 10 తులాల వెండిని బహుమతిగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**మక్తల్ మేజర్ న్యూస్** వరంగల్ జిల్లా గీసుకొండ లో గత జనవరి 9 నుండి 11 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల ఖో ఖో పోటీలలో ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి మక్తల్ మండలం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని విద్యార్థిని శశిరేఖ పాల్గొని, అసమాన క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, పిడి బి. రూప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైన శశిరేఖ ఈ నెల 2 నుండి 5 వరకు ఒడిశా రాష్ట్రం పూరిలో జరుగు జాతీయ స్థాయి మహిళల ఖో ఖో పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఆడుతుందని పాఠశాల పిడి బి. రూప తెలిపారు. శశిరేఖ ఇంతకుముందు కూడా మూడు జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొని ప్రశంసా పత్రాలు అందుకున్నదని పిడి బి. రూప తెలిపారు.పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య మాట్లాడుతూ... మా పాఠశాల పిడి బి.రూప జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు టెక్నికల్ అఫీషియల్ గా, మా విద్యార్థిని శశిరేఖ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మా పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచినందుకు వారిని అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శశిరేఖను అందుకు కృషిచేసిన పిడి,బి.రూపను పాఠశాల జిహెచ్ఎం జి. వెంకటయ్య, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు ,గ్రామ పెద్దలు అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల మహాసభను జయప్రదం చేయండి.



**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 5వ తేదీన జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభలలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ యూనియన్ నారాయణ పేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి రాము కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మహాసభ గోడపత్రిక ను మరికల్ మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో జేసీబీ డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్, జీపీ నాయకులు బాలయ్య, రాజు, లక్ష్మి, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేదోడికి ఇచ్చింది..ఇచ్చేదీ కాంగ్రెస్సే..



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పెదోడికి ఏమైనా చేశాయి అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గతంలో రోటీ కపడా ,మఖాన్, గరిభీ హటావో, ఇందిరమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని అన్నారు. అలాగే పండగ రోజుల్లో మాత్రం సన్న బియ్యం తినే పేదోడు.. ఇకమీదట ప్రతి రోజు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ఎంతో ఖర్చుతో కూడుకున్న, సన్న బియ్యం పంపిణీ కార్రమాన్ని అమలు చేసిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికు మక్తల్ నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, తహసిల్దార్ సతీష్ కుమార్, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే, జిఎంఆర్ సన్న బియ్యం పంపిణీ



**చిన్న చింతకుంట ,మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మండల పరిధిలోని నెల్లికొండి గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు చిన్నచింతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి తెలిపారు అదేవిధంగా మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ ఆదేశాల మేరకు చిన్న చింతకుంట మండలం లో గ్రామంలో బుధవారం ఉదయం 7:00 గంటలకు మండల అద్యక్షుడు నరేందర్ రెడ్డి అధ్యక్షతన జై బాపు, జై భీమ్, జై సంవిధన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా బండర్ పల్లి గ్రామం లో పాదయాత్ర నిర్వహించ బడుతుందని మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమనికి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనగలరు.

## ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం



ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వము అన్ని హామీలను నెరవేరుస్తుందని దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలు నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి జరుగుతుందని అన్నారు. ఆహార భద్రత చట్టంతో దేశంలోనే పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి లారీ బోల్తా



**చారకొండ: మేజర్ న్యూస్ :** అదుపుతప్పి లారీ బోల్తా పడి డ్రైవర్, క్లీనర్ కి స్వల్ప గాయాలైన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని జూపల్లి సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం కల్వకుర్తి నుండి దేవరకొండ వైపుకు చక్కెర లోడుతో వేగంగా వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో లారీ ఇంజన్, బాడి క్యాబిన్ వేరువేరుగా విడిపోయాయి. డ్రైవర్ లక్ష్మినారయణ, క్లీనర్ ఏడుకొండల్ కు సల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న చారకొండ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈసంఘటనపై ఎలాంటి పిర్యాదు అందలేదని ఏఎస్ఐ అంజయ్య తెలిపారు.

## రేప్ కేస్ నిందితులను కఠినంగా శిక్షిస్తాం



**ఊరుకొండ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట లోని అభయాంజనేయ స్వామి ఆలయ సమీపంలో శనివారం మహిళా భక్తురాలపై గ్యాంగ్ రేప్ జరిగిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో మల్టీజోన్ 2 ఐజి వి. సత్యనారాయణ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాయిడ్ రఘునాథ్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తో కలిసి మంగళవారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఐ జి సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. గ్యాంగ్ రేప్ కు పాల్పడిన 7 మంది నిందితులను ఇప్పటికే అరెస్టు చేశామని వారి నుంచి అన్ని వివరాలు సేకరించి అత్యాచారానికి పాల్పడినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. ఇదే కాకుండా మరికొన్ని కేసులలో నిందితులు ఉన్నట్లు గుర్తించి పూర్తిస్థాయిలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. నిందితులకు లా పట్ల అవగాహన ఉండడంతో ఆలయానికి వచ్చే మైనర్లు, బాయ్ ఫ్రెండ్స్ తో వచ్చే వారి నుండి డబ్బులు తీసుకుని వదిలేసేవారని చెప్పారు. వివాహిత మహిళలే టార్గెట్ గా వారి బలహీనతలను ఆసరాగా చేసుకొని ఈ ఆఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఐజి పేర్కొన్నారు. వారి నుండి బంగారు తీసుకోకుండా కేవలం డబ్బులు మాత్రమే తీసుకునేవారని ఇలా అయితే ఏలాంటి ఇబ్బంది ఉండదని భావించి పకడ్బందీ ప్రణాళికతో నిందితులు పంజా విసిరే వారిని చెప్పారు. 7 మంది నిందితులు మహేష్ గౌడ్, సాదిక్ బాబా, మార్వాకుల అంజి గౌడ్, కార్తీక్ గౌడ్, వాగుల్దాస్ మణికంఠ గౌడ్, హరీష్ గౌడ్, మట్ట అంజి గౌడ్ లు తమధీనంలోనే ఉన్నారని తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపడతామని ఐజి సత్యనారాయణ వెల్లడించారు. ఆయన వెంట డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ నాగార్జున, ఎస్సైలు మాధవరెడ్డి, కృష్ణదేవ ఉన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో యువకుడు మృతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన వీరెడ్డి మధుసూదన్ రెడ్డి కుమారుడు వీరెడ్డి ఆనంద రెడ్డి (32) బ్రెయిన్ స్ట్రోక్ తో మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఉగాది పండుగ రోజు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిన సదరు యువకుడు అకస్మాత్తుగా వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సదరు యువకుడు రెండు రోజులు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒక్కసారిగా కల్వకుర్తి పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## జనాలు తిడుతున్నారని... జంతువులపై దౌర్జ్యనమా..?



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైడ్రా పేరుతో జనాల వద్దకు వెళితే పొట్టు పొట్టునా తిడుతుండడం వల్లనే... మూగ జీవాలు ఉన్న ప్రాంతానికి వెళితే అవి ఎలాగో తిట్టలేవనే ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డి సర్కార్ ఎలాగైనా సరే భూములు లక్కోవడమే పనిగా పెట్టుకున్నట్లుగా ప్రస్తుతం హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న సంఘటన స్పష్టం చేస్తుందని నారాయణ పేట మాజీ శాసన సభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్.సీ.యూ భూములను కాపాడుకునేందుకు వందల మంది విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తుంటే ప్రభుత్వం తరపున ఒక మంత్రి కానీ, ఒక అధికారి కానీ యూనివర్శిటీ కి వెళ్లి విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవాల్సింది పోయి అక్రమంగా రాత్రికి రాత్రే వందల సంఖ్యలో బుల్డోజర్లను రప్పించి భూములను చదును చేసే పనులకు శ్రీకారం చుట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సంఘటనను అడ్డుకపోయిన విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు నమోదు చేయదాన్ని ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు ఇదే యూనివర్సిటీలో విద్యార్థులతో కలిసి ఫుట్బాల్ ఆడిన రేవంత్ రెడ్డికి అప్పుడే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై కన్ను పడిన విషయం 15 నెలల తర్వాత ఇప్పుడిప్పుడే స్పష్టం అవుతుందనీ తెలిపారు. రేవంత్ రెడ్డి తీరు ఇలాగే కొనసాగితే ఇదే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిన్ను తెలంగాణ ప్రజలు, విద్యార్థులు రాబోయే రోజుల్లో ఫుట్బాల్ అడడం మాత్రం ఖాయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనక్కి తగ్గవలసిన అవసరం ఎంతో ఉంది అని తెలిపారు.

## నేడు చాకల్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకలి పల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో 22వ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రారంభించినట్లు తాసిల్దార్ తిలక్ రెడ్డి తెలిపారు

# రక్తదానం చేద్దాం -ప్రాణదాతలుగా నిలుద్దాం

## రక్త దాతలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన రక్త దాతలకు గవర్నర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారి సర్టిఫికెట్లను బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పూర్వ సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ కట్ట బాల రాజ్, సభాధ్యక్షులు ప్రముఖ కవి, రచయిత కోయి కోటేశ్వర్‌రావులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన సామాజిక కార్యకర్త, మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ కు అభినందనలు తెలుపుతు సమాజం హితం కోరుతు సొసైటీ చేస్తున్నకృషి సంతోషదాయకమన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని తద్వారా రక్త అందక వీడుతున్న వారికి ప్రాణదాతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ సభ్యులు చేపూరి సునీత, సుజాత, మేరీ ఉమ, యోగిత, రాజు, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో పోరాటాలను ఆపలేరు : బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్



కూకట్పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్తూ... ప్రజా హక్కులను కలరస్తుందని, అరెస్టులతో పోరాటాలను ఆపలేరని బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎచ్.సి.యు భూముల వేలంపాటుకు వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతుగా పిలుపునిచ్చిన బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ లో భాగంగా మంగళవారం పలువురు బీజేపీ నాయకులను కూకట్పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బీజేపీ రాష్ట్ర ఓ.బి.సి నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి, విశాల్ సాగర్, బాల కుమార్, మంజునాథ్, సంతోష్ గుప్తా తదితరులు ఉన్నారు.

## అంకుర హాస్పిటల్స్ విస్తరణకు ఆసియా అభివృద్ధి బ్యాంకు భారీ నిధులు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మహిళలు మరియు పిల్లల కోసం సూపర్-స్పెషాలిటీ టేరిషియరి మరియు క్వాటర్నరీ కేర్ సేవలలో ప్రత్యేకత కలిగిన ప్రముఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాత అంకుర ఆసుపత్రి, ఆసియా అభివృావిద్ధి బ్యాంకు (ౡా) నుండి 165 కోట్ల రూపాయల నిధులను విజయవంతంగా అందుకున్నట్లు వెల్లడించింది. ఈ వ్యూహాత్మక పెట్టుబడి అంకుర యొక్క ప్రతిష్టాత్మక విస్తరణ ప్రణాళికలకు మద్దతు ఇవ్వనుంది. భారతదేశం అంతటా దాని మార్కెట్ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి, ఆరోగ్య సంరక్షణ అవకాశాలను మెరుగుపరచడానికి దాని దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది. అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృాఎష్ణ ప్రసాద్ ఉన్నం ఈ ముఖ్యమైన మైలురాయి గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఆసియా అభివృాఎద్ధి బ్యాంకు నుండి ఈ ముఖ్యమైన ఆర్థిక సహాయం అందుకోవడం భారతదేశంలో మహిళలు, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనే మా నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. ఇది మా పీడియాట్రిక్, ప్రసూతి మరియు గైనకాలజీ సేవలను మెరుగుపరచడానికి, మా సౌకర్యాలను విస్తరించడానికి, మరిన్ని కుటుంబాలను చేరుకోవడానికి, వారు అత్యున్నత ప్రమాణాలతో కూడిన సంరక్షణను పొందేలా చూసుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. విస్తరణ వ్యూహంలో భాగంగా, అంకుర హాస్పిటల్స్ భారతదేశంలోని కీలక నగరాల్లో కొత్త అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడంపై దృాఎష్టి సారించింది. ప్రసూతి మరియు గైనకాలజీలో



ప్రపంచ స్థాయి సంరక్షణను అందించడంలో అంకుర హాస్పిటల్స్ ప్రత్యేకత కలిగి ఉంది. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ విభాగాలు, సంతానోత్పత్తి చికిత్సలు, హై-రిస్క్ ప్రసూతి, సమగ్ర ప్రినేటల్ మరియు ప్రసవానంతర సంరక్షణ వంటి సేవలను అందిస్తుంది. ఈ ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు మరియు వివిధ స్త్రీ జననేంద్రియ పరిస్థితులకు చికిత్సతో సహా గైనకాలజీలో అధునాతన శస్త్రచికిత్స పరిష్కారాలు కూడా ఉన్నాయి. అలాగే, అంకుర హాస్పిటల్స్ అధునాతన నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్, అన్ని పీడియాట్రిక్ సబ్-స్పెషాలిటీలు, పీడియాట్రిక్ సర్జరీ, పిల్లల అభివృాఎద్ధి, పిల్లలకు ప్రవర్తనా ఆరోగ్యం వంటి ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి కట్టుబడి ఉంది. ఏడిబి మద్దతుతో, అంకుర హాస్పిటల్స్ దాని సౌకర్యాలను మెరుగుపరచడానికి, దాని ప్రభావాన్ని విస్తృాఎతం చేయడానికి, భారతదేశం అంతటా అసాధారణమైన సంరక్షణను అందించడం కొనసాగించడానికి సిద్ధంగా ఉంది.

## 'ఇంద్రియా' జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆభరణాల ప్రియుల ప్రియమైన గమ్యస్థానంగా మారడమే లక్ష్యంగా 'ఇంద్రియా' ఆదిత్య బిర్లా జ్యువెలరీ విస్తరణ చేపట్టింది. అందులో భాగంగా ఏఎస్ రావు నగర్లో తన మూడో షోరూమ్ను ప్రారంభించింది. కేవలం వారం రోజుల్లోనే కొండాపూర్, కొంపల్లి ప్రాంతాల్లో షోరూమ్లు ప్రారంభించిన తర్వాత ఇప్పుడు ఈ స్టోర్ ప్రారంభించడం ద్వారా ఇంద్రియా హైదరాబాద్ మార్కెట్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఈ సందర్భంగా ఇంద్రియా సీఈఓ సందీప్ కోహ్లీ మాట్లాడుతూ దేశవ్యాప్త విస్తరణలో భాగంగా దక్షిణాదిలోకి ప్రవేశించామన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మరిన్ని దుకాణాలు ప్రారంభించాలన్న ప్రణాళికలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ చాలా కాలంగా అద్భుతమైన ఆభరణాలకు పర్యాయపదంగా ఉందన్నారు. ఇది దాని రాజ వారసత్వం, సాంస్కృాఎతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ముత్యాల నగరం అని పిలువబడే ఈ నగరం చక్కటి హస్తకళకు ప్రసిద్ధి చెందిందన్నారు. క్లిష్టమైన కుందన్, పోల్కి డిజైన్లతో పాటు బస్రా ముత్యాల కళాత్మక ఆకర్షణ ఈ నగరానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకు వచ్చాయన్నారు. హస్తకళను గౌరవించే హైదరాబాద్ ఇప్పటికి సంప్రదాయ ఆభరణాల శైలిని ప్రదర్శించే ఒక ప్రధాన గమ్యస్థానంగా ఉందన్నారు. భారతదేశంలో 18 స్టోర్లను నెలకొల్పిందన్నారు. వీటిలో ఢిల్లీలో ఐదు, ముంబయిలో మూడు, అహ్మదాబాద్, జైపూర్, పుణే, హైదరాబాద్లో రెండు చొప్పున, ఇండోర్, సూరత్లో ఒక్కొక్కటి ఉన్నాయన్నారు. 15,000 పైగా ఎంపిక చేసిన ఆభరణాలు, 5,000 పైగా ప్రత్యేక డిజైన్లతో ఇంద్రియా ఆభరణాల ప్రేమికుల కోసం అపూర్వమైన ఎంపికను అందిస్తుందన్నారు. ఇది దక్షిణాదిలో బ్రాండ్ అభివృాఎద్ధికి బలమైన వేదికను సిద్ధం చేస్తుందన్నారు. ఆభరణాలు ఇప్పుడు కేవలం పెట్టుబడిగా మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని తెలియజేసే ప్రత్యేక ప్రతీకగా మారుతున్నాయని చెప్పారు. ఇంద్రియాలో అపురూపమైన డిజైన్లు కలవన్నారు. ప్రాచీన సాంస్కృాఎతిక వారసత్వం, విలాసవంతమైన ఆభరణాలపై నమ్మకం కలిగిన హైదరాబాద్లో మా కొత్త షోరూమ్లు ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### రంగారెడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రినాథ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా ప్రవేశపెట్టిన రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని చంపపేట డివిజన్ లోని కర్మఘాట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బద్రినాథ్ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ ద్వారా అందించే సన్నబియ్యం పథకం దేశంలోనే ప్రతిష్టాత్మకమైనదని కొనియాడారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మధు యాస్కి గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం చంపాపేట డివిజన్ కర్మన్ ఘాట్ గ్రామంలో రేషన్ షాప్ ద్వారా లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల హామీ కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోయిలకొండ సునీల్ కుమార్, అల వెంకట్ రెడ్డి , గారాల ప్రవీణ్ గౌడ్, శుభోదయం కాలనీ అధ్యక్షులు గారాల శ్రీకాంత్ గౌడ్, దిలీప్ రెడ్డి ,బాబుగౌడ్, అనసూయ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్ ,గడ్డం వెంకటేశ్ ,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ రంజాన్ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులను కలిసి 'ఈద్ ముబారక్' తెలిపారు

**-(మల్కాజిగిరి, మేజర్ న్యూస్):**



పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకుని మౌలాలికి చెందిన ముస్లింలు, స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ను కలిసి షీర్ కుర్మా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారికి స్వీట్ తినిపించి, రంజాన్ ముబారక్ తెలిపారు.

**- (మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల కోసం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ఒకటవ రేషన్ షాపులో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం నీ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వైవిధ్యాసాగర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, రాము నాయక్, జగన్ గౌడ్ ,విక్రమ్ గౌడ్ ,రవి నాయక్, పిట్ల శేఖర్ , రామస్వామి, తిరుమల%శీ% పల్లి సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, దస్తు, మనోజ్, డీలర్లు ఆనంద్ గౌడ్, భీమ్ రెడ్డి, విఠల్ నాయక్,నరసింహులు, హరిఫ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పేదలు సైతం ధనవంతుల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని గ్రామాలలో చౌకధర దుకాణాల ద్వారా పంపిణీ కార్యక్రమం మంగళవారం మండల పరిధిలోని కారూర్, నవాబుపేట్, రుద్రారం, కాకర్లపడ్, తీగలపల్లి, గురుకుంట గ్రామాలలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,ఏఎంసి చైర్మన్ హరలింగం,మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,నాయకులు భూపాల్ రెడ్డి,వాసు యాదవ్, దేపల్లి వెంకటేష్ గౌడ్, నవాజ్ రెడ్డి,ఎం.డి మహేక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మైసమ్మ కమిటీ డైరెక్టర్, యువత అధ్యక్షులు నీలకంఠ,రవీందర్ రెడ్డి,రమేష్ గౌడ్,సిర్ప సత్యం, కొల్లి నర్సింలు, ఎరుకలి రాములు, శంకర్ నాయక్, సంతోష్ నాయక్, బంక ఆంజనేయులు, బంక వెంకటయ్య,నరేష్ మంగేష్ నాయక్,గోపాల్ యాదవ్, బక్క బాలయ్య, లక్ష్మణ్, తిరుపతయ్య,మరికంటి నరసింహులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం ప్రారంభం.



**రాజపూర్ మేజర్ న్యూస్ :** రాయపల్లి గ్రామంలో సన్నబియ్యం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సన్నబియ్యం పథకం

### - మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం పేదలకు వరమని జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. మంగళవారం జడ్చర్ల మున్సిపాలిటీ 23వ వార్డు పరిధిలోని రేషన్ షాప్ నంబర్ 1లో పుర చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేసి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నర్సింగరావు ,కౌన్సిలర్లు ఉమా శంకర్ గౌడ్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, రఘురాం గౌడ్, రమేష్, నాయకులు కోనేటి నరసింహులు, అల్వాల్ రెడ్డి, రేషన్ డీలర్ పాల్గొన్నారు.

# బాలికల్లో ఆత్మస్థైర్యం నింపేలా..



- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు కరాటేలో శిక్షణ
- పియం శ్రీ పథకంలో ప్రతి రోజు సాధన చేయిస్తున్న కరాటే మాస్టర్ ముఖేష్
- సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థినులుజి
- రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన అంబటిపల్లి బాలికలు



**లింగాల, మేజర్ న్యూస్ :** సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపుల నుంచి బాలికలు తమను తాము రక్షించుకోవడంతో పాటు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇప్పిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న బాలికలకు వారంలో మూడు రోజులపాటు విద్యార్థినిలకు ఆత్మ రక్షణ క్రీడా అయినా కరాటేలో నిపుణుల శిక్షణ ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎం శ్రీ పథకం కింద మండల పరిధిలోని అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు పాఠశాల పని దినాల్లో ప్రతిరోజు విద్యార్థులకు రెండు గంటల చొప్పున విద్యార్థినులతో కరాటే మాస్టర్ ముఖేష్ కరాటేలో సాధన చేయిస్తున్నారు. దీంతో విద్యార్థీనీలు శారీరక మానసిక ఆత్మస్థైర్యాన్ని పొందుతున్నారు. ప్రస్తుత సమాజంలో తమ పిల్లలను చదువులకోసం తల్లిదండ్రులు బయటికి పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. బాలికలకు చదువు ఒక్కటే సరిపోదని వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అబ్బాయిలతో దీటుగా ఉండేలా కరాటేలో ఆత్మరక్షణ, ఎదురుదాడిలో శిక్షణ ఇస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం నియమించిన శిక్షకులు పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కరాటే మాస్టర్లు విద్యార్థుల చేత సెల్ఫ్ డిఫెన్స్ పై కరాటే కసరత్తులు చేయిస్తున్నారు. వెన్నుతట్టి ప్రోత్సహించాలే గాని ఏ రంగంలోనైనా రాణిస్తామని నిరూపించారు అంబటిపల్లి విద్యార్థినిలు. ఇటీవల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరుచుతూ 8వ తరగతి విద్యార్థిని మహేశ్వరి తన ప్రావీణ్యాన్ని కనపరుచుతూ బంగారు పతాకాన్ని కైవసం చేసుకుని సత్తా చాటుకుంది. అదేవిధంగా ఆరవ తరగతి విద్యార్థిని భార్గవి రాణించి వెండి పతకాన్ని సాధించింది. విద్యార్థినీలలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఆత్మరక్షణ క్రీడగా ప్రసిద్ధికెక్కిన కరాటేలో శిక్షణ ఇస్తూ మెలుకువలు నేర్పిస్తున్న కరాటే మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బహుమతులు సాధించి ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన ఇద్దరు బాలికలను ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరాణి అభినందించారు. విద్యతోపాటు కరాటే రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థినీలు ప్రత్యేక శిక్షకుల సమక్షంలో కరాటే శిక్షణలో పాల్గొని సద్వినియోగం చేసుకుంటున్నారు .కరాటేతో విద్యార్థినుల్లో తమపై తమకు నమ్మకం, ఆత్మస్థైర్యం పెరగడం చూసి వారి తల్లిదండ్రులు విద్యా సంవత్సరం మొత్తం నిత్యం కరాటేలో శిక్షణ ఇస్తే ఇంకా బాగుంటుంది అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.కరాటే ఎంతో అవసరమని బాలికలు పేర్కొన్నారు.అంబటిపల్లి పాఠశాలలో ఆత్మరక్షణ కోసం ప్రతి రోజు కరాటేను నేర్పిస్తున్నారు. కరాటే మాస్టర్ ముఖేష్ పలు మెళకువలు చెబుతున్నారని తెలిపారు. తమను తాము ఎలా రక్షించుకోవాలో సూచిస్తున్నారు. దీంతో ఎదుటి వారిని ఎదుర్కొంటామనే నమ్మకం కలుగుతుంది. ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరికి కరాటే ఎంతో అవసరం. ముఖ్యంగా అమ్మాయిలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందుతుందని అన్నారు. కరాటేతో తమపై తమకు ఎంతో నమ్మకం ఏర్పడుతోందని అన్నారు. ఆపదలో ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అలాగే మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతోందన్నారు. ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో నిత్యం గంట పాటు ఈ కరాటేలో శిక్షణ ఇస్తే బాగుంటుంది. అదేవిధంగా శిక్షణ పొందుతున్న విద్యార్థినిలకు కరాటే డ్రెస్ ను కూడా ఉచితంగా అందజేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు సూచిస్తున్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ రేషన్ దుకాణాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పని చేసే ప్రభుత్వమని మరోసారి రుజువు చేసిందన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు, అన్ని వర్గాలకు సమాన పాలన అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శానవాజ్ ఖాన్, శ్రీధర్ రెడ్డి,బాలు నాయక్, చిత్తరి శ్రీను, చిన్న,రవి,యాదగిరి చారి, మసుద్, చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్,రేష్మ, నాని యాదవ్, దామోదర్ రెడ్డి,ఆంజనేయులు,పాండు రంగా రెడ్డి,జమ్ముల శ్రీకాంత్,శేఖర్, సైదులు యాదవ్,రాం పర్వాతాలు,ఆరిఫ్,శివ ప్రసాద్, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఫోటో యూనియన్ చేయూత



**లింగాల,మేజర్ న్యూస్:** ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందిన ఫోటోగ్రాఫర్ కుటుంబం ఆపదలో ఉండడంతో చలించిపోయిన ఫోటోగ్రాఫర్లు ఆ కుటుంబాన్ని ఆదుకుంటూ ఆర్థిక సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచిన సంఘటన లింగాలలో మంగళవారం జరిగింది. మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ సురేష్ గత తొమ్మిది రోజుల క్రితం మృతి చెందడంతో అచ్చంపేట తాలూకా ఫోటో, వీడియో గ్రాఫర్ల యూననియన్, ఆధ్వర్యంలో మృతుడు సురేష్ తల్లిదండ్రులకు 68 వేల రూపాయలు అందజేశారు. పేదరికంతో మగ్గుతున్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాన్ని యూనియన్ పరంగా ఆదుకొనటానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి నిరుపేద పిల్లలకు విద్యా పరంగా చేత అందిస్తున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాలూకా ఫోటో, వీడియో యూనియన్ అధ్యక్షులు తాటికొండ గిరి, కోశాధికారి సలేశ్వరం, లింగాల మండల అధ్యక్షులు భాస్కర్, సీనియర్ ఫోటో గ్రాఫర్ ఆనంద్, అనిల్, రంజిత్, రాజు, కళ్యాణ్, ప్రచార కార్యదర్శి పిల్లి బాలరాజు, ఫోటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757